PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

ఆదివారం 23-11-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 80 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083



## హైదరాబాద్‌లో భారీ భూ కుంభకోణం

**9,300 ఎకరాల భూములను క్రమబద్ధీకరణ పేరుతో అప్పగించేందుకు ప్రభుత్వం ప్రయత్నం**

**హెచ్‌ఐఎల్‌టీపీ విధానం భారీ స్కామ్‌కు మార్గం: కేటీఆర్**

**లక్షల కోట్ల ఆస్తిని తక్కువ ధరకే ఇస్తున్నారని ఆరోపణ**

**సీఎంకు సన్నిహితులే ప్రధాన లబ్ధిదారులంటూ వ్యాఖ్య**

హైదరాబాద్: హైదరాబాద్ పరిధిలోని వేల ఎకరాల విలువైన ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరణ పేరిట ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ ధరకే పంపేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని %బీ=ా% వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. తాజాగా తీసుకొచ్చిన హెచ్‌ఐఎల్‌టీపీ రాష్ట్రానికి లాభం కాదు, నిర్దిష్ట వర్గాలకు ప్రయోజనం చేకూర్చే పథకం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, ఈ విధానాన్ని "ఇప్పటి వరకూ రాష్ట్రం చూసిన అతి పెద్ద భూ వివాదానికి అడ్డం పెట్టిన పత్రం"గా అభివర్ణించారు.

**9,292 ఎకరాల భూమి విలువ 4-5 లక్షల కోట్లు**

బాలానగర్, జీడిమెట్ల, అజామాబాద్, సనత్‌నగర్ సహా ముఖ్య పనివర్గ ప్రాంతాల్లో ఉన్న 9,292 ఎకరాల భూమికి ప్రస్తుత మార్కెట్ విలువ ఎకరాకు సగటున 40-50 కోట్లు ఉంటుందని

(మిగతా 2వ పేజీలో)

# యువతకు భారతీయ సంస్కృతి చేరాల్సిన అవసరం ముఖ్యం

::: రాష్ట్రపతి ముర్ము

- రాష్ట్రపతి నిలయంలో రెండో భారతీయ కళా మహోత్సవం ప్రారంభం
- పశ్చిమ రాష్ట్రాల ఆచారాలు, కళామతాలు తెలంగాణకు పరిచయం
- దేశ సంస్కృతిని యువత గ్రహించేలా కార్యక్రమాల ప్రాముఖ్యతపై ముర్ము వ్యాఖ్య
- హస్తకళలు నుంచి వంటకాల వరకు తొమ్మిది రోజుల సాంస్కృతిక ప్రదర్శనలు
- ఎక్ భారత్-శ్రేష్ఠ్ భారత్ తత్వానికి ప్రతిరూపంగా ఈ ఉత్సవం
- రాష్ట్రపతికి మేడారం జాతరకు మంత్రి సీతక్క ఆహ్వానం
- రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవం ఘన ప్రారంభం

హైదరాబాద్: భారతీయ సంస్కృతి, సంప్రదాయాల వైవిధ్యాన్ని యువత అధ్యయనం చేయడం అత్యవసరమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము స్పష్టం చేశారు. భారతదేశంలోని పశ్చిమ రాష్ట్రాల కళా వారసత్వాన్ని తెలంగాణ ప్రజలకు అందించేందుకు రూపొందించిన భారతీయ కళా మహోత్సవం%-%2025 రెండో ఎడిషన్ శుక్రవారం సికింద్రాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో ప్రారంభమైంది. రాష్ట్రపతి ముర్ము సంప్రదాయ జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవానికి శ్రీకారం చుట్టగా, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, గజేంద్రసింగ్ షెకావత్, మంత్రి సీతక్క తదితరులు పాల్గొన్నారు.

**పశ్చిమ భారత సంస్కృతి హైలైట్**

ఈ ఉత్సవం తొమ్మిది రోజులపాటు సాగనుంది. గుజరాత్, మహారాష్ట్ర,

(మిగతా 2వ పేజీలో)





## స్టార్టప్ రంగంలో ప్రపంచవేదికపై తెలంగాణ


- విద్య-నైపుణ్యం-ఉపాధికి కేంద్రంగా నూతన విధానం
- జేఎన్‌టీయూహెచ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం హామీ
- జేఎన్‌టీయూహెచ్ డైమండ్ జూబ్లీ వేడుకల్లో ఉపముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్: తెలంగాణను స్టార్టప్ ఆర్థిక వ్యవస్థకు అగ్రగామిగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం సంకల్పించిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. జేఎన్‌టీయూహెచ్ డైమండ్ జూబ్లీ వేడుకల్లో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఆయనురాష్ట్ర విద్యా విధానం పూర్తిగా మార్పు దిశగా సాగుతోందని, "తెలంగాణ రైజింగ్%-%2047" పథకంలో విద్య, నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు.

**యువత ఉద్యోగాలను సృష్టించే స్థాయి అవసరం**

భట్టి మాట్లాడుతూతరాలు ఉద్యోగాలు వెతుక్కునే దశనుంచి, వాటిని సృష్టించే దిశగా నడవాలని అన్నరు. విద్య ఖర్చు కాదని, దీర్ఘకాల పెట్టుబడిగా ప్రభుత్వం భావిస్తోందని

(మిగతా 2వ పేజీలో)



## దుబాయ్ ఎయిర్‌షోలో కుప్పకూలిన తేజస్

**టేకాఫ్ వెంటనే నియంత్రణ కోల్పోయిన ఫైటర్ జెట్**

**ప్రమాదంలో పైలెట్ మృతి**

**అగ్నిజ్వాలల్లో మునిగిపోయిన యుద్ధ విమానం**

**కారణాలపై పూర్తి స్థాయి విచారణ ప్రారంభం**

**ఐఏఎఫ్ దిగ్భ్రాంతికుటుంబానికి అండగా ఉంటామంటూ హామీ**

**రెండున్నర దశాబ్దాల్లో రెండో తేజస్ ప్రమాదం**

న్యూఢిల్లీ/దుబాయ్: ప్రపంచ విమాన ప్రదర్శన వేదికగా నిలిచిన దుబాయ్ ఎయిర్‌షోలో శుక్రవారం ఘోర ప్రమాదం జరిగింది. భారత వైమానిక దళానికి చెందిన తేలికపాటి యుద్ధ విమానం తేజస్ ఎంకే-1 విన్యాసాల్లో పాల్గొంటున్న సమయంలో హఠాత్తుగా కూలిపోయి అగ్నికీలల్లో మునిగిపోయింది. పైలట్ వింగ్ కమాండర్ నమాన్ సయాల్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. టేకాఫ్ తీసుకున్న కొన్ని క్షణాల్లోనే విమానం కిందకు జారిపడటం, వెంటనే అగ్ని బంతిలా పేలిపోవడంలో ఉన్నవారిని భయానక దృశ్యానికి గురిచేసింది. దట్టమైన పొగ ఎగిసిపడటంతో ఎయిర్‌షో ప్రాంగణంలో గందరగోళం నెలకొంది. అగ్నిమాపక బృందాలు ప్రయత్నించి మంటలను

(మిగతా 2వ పేజీలో)

# హైదరాబాద్‌లో భారీ పౌల్ట్రీ ఎక్స్‌పో



**దక్షిణాసియా స్థాయిలో అతిపెద్ద వేదికకు నగరం ఆతిథ్యం**

**అంతర్జాతీయ నిపుణులు, 50 దేశాల ఎగ్జిబిటర్లు పాల్గొననున్న వేడుక**

**ఆహార భద్రత-ఆటోమేషన్‌పై ప్రధాన చర్చలు**

**సీఎం రేవంత్‌ను కలిసిన పౌల్ట్రీ సంఘాలు**

హైదరాబాద్: దేశంలో పౌల్ట్రీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, 'పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో%-%2025' పేరిట దక్షిణాసియా స్థాయిలోని అతిపెద్ద పౌల్ట్రీ ఈవెంట్‌కు హైదరాబాద్ మరోసారి వేదిక కానుంది. హైటెక్స్‌లో నవంబర్ 25 నుంచి 27 వరకు మూడు రోజుల పాటు ఈ ఎగ్జిబిషన్‌ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.

**1,500 మంది ప్రతినిధులు, 50 దేశాలు**

ఈ ఎక్స్‌పోలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న పౌల్ట్రీ నిపుణులు, పరిశ్రమ ప్రతినిధులు, పరికర తయారీ సంస్థల ప్రతినిధులు సహా దాదాపు 1,500 మంది పాల్గొననున్నారు. సస్టైయినబుల్ ఫీడ్ మేనేజ్‌మెంట్, ఆటోమేషన్, పౌల్ట్రీ వ్యాధుల నియంత్రణ, ఎరువుల నిర్వహణ, భవిష్యత్ ఉద్యోగావకాశాలు వంటి

(మిగతా 2వ పేజీలో)

# హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్

**మావోయిస్టు కేంద్ర కమిటీ ఆరోపణ.. ఫిరాయింపు కథనాలన్నీ కల్పితం**

**మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌పై అనేక ప్రశ్నలు.. 23న దేశవ్యాప్త బంద్‌కు అభయ్ పిలుపు**



భద్రాద్రి కొత్తగూడెం: మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మడ్వి హిడ్మా మృతిపై మావోయిస్టులు తీవ్ర ఆక్షేపణలు వ్యక్తం చేస్తున్నారు. హిడ్మా, ఆయన భార్య రాజేను సజీవంగానే అదుపులోకి తీసుకొని, అక్కడే కఠిన హింసకు గురిచేసి చంపారని మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ ఒక లేఖలో పేర్కొన్నారు. అనంతరం అడవిలో జరిగిన ఎన్‌కౌంటర్‌గా కథను నక్కినట్టు మార్చి ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఘటనను వ్యతిరేకిస్తూ ఈ నెల 23న దేశవ్యాప్తంగా బంద్ పాటించాలని పిలుపునిచ్చారు. 20వ తేదీన రాసిన అభయ్ లేఖ శుక్రవారం వెలుగులోకి వచ్చింది. అభయ్ వెల్లడించిన వివరాల ప్రకారం హిడ్మా, ఆయన జీవిత సహచరి

(మిగతా 2వ పేజీలో)



## పీజీ మెడికల్ ప్రవేశాల తర్వాత నిబంధనల మార్పు సరికాదు: హైకోర్టు

**ప్రవేశాల ప్రక్రియ మొదలైన తర్వాత కొత్త 'లోకల్ కోటా' రూల్స్ పై ధర్మాసనం ఆక్షేపణ**

**ప్రభుత్వం జారీ చేసిన జీఓ 200ను ఈ విద్యా సంవత్సరానికి స్టే**



## అందుకే తక్కువ ధరకు భూములు ఇస్తున్నాం

: కేటీఆర్‌పై మంత్రి శ్రీధర్‌బాబు ఆగ్రహం

**పదేళ్లు మంత్రిగా ఉన్న కేటీఆర్ ప్రజలకు అవాస్తవాలు చెబుతున్నారన్న శ్రీధర్ బాబు**

# హైదరాబాద్‌లో భారీ భూ కుంభకోణం



కేటీఆర్ తెలిపారు. అంటే మొత్తం విలువ 4%-%5 లక్షల కోట్లు అని అన్నారు. కానీ ప్రభుత్వం వీటిని క్రమబద్ధీకరణ పేరుతో కేవలం ప్రభుత్వ రేటు 30% ధరకు ఇవ్వడానికి సిద్ధమవుతోందని ఆరోపించారు. "నిజమైన విలువలో 70% ఎక్కడికి వెళ్తుంది? ఎవరి కోసం ఈ రాయితీలు?" అని ఆయన ప్రశ్నించారు. ఈ భూములు మొదట పరిశ్రమల అభివృద్ధికి కేటాయించబడినప్పటికీ, ఇప్పుడు పంథా మారిందని, పరిశ్రమల పేరిట భూములను నిర్దిష్ట ప్రైవేట్ గ్రూపులకు చేరవేసే ప్రక్రియ జరుగుతోందని ఆయన ఆరోపించారు. గతంలో ఇలాంటి ప్రతిపాదనలు తాము అధికారంలో ఉన్నప్పుడు తిప్పికొట్టామని, "ప్రభుత్వ ఆస్తిపై దోపిడీకి ఏదో ఓ పాలసీ సాకుగా వాడుతున్నట్టుంది" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. హెచ్ఐఎల్‌టీపీ ప్రకారం క్రమబద్ధీకరణ దరఖాస్తులకు 7 రోజుల్లో అనుమతి ఇవ్వడం, 45 రోజుల్లో మొత్తం ఫైల్ ముగించడంఈ వ్యవహారం వెనుక త్వరపడే కారణాలు అనుమానాస్పదంగా ఉన్నాయని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. "లక్షల కోట్ల భూముల నిర్ణయాలను ఇలా తొందరగా ఆమోదించడంలో ఏ అవసరం ఉంది? ఇది భూ సంస్కరణ కాదు, ఇప్పటికే మాట్లాడుకున్న లావాదేవీలకు ఇచ్చిన ఫాస్ట్ ట్రాక్" అని అన్నారు. ఈ అధికారిక పాలసీ వెనుక కొందరు ప్రత్యేక వ్యక్తుల ప్రయోజనాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. అందులోనే ఏవీ రెడ్డి, కృష్ణారెడ్డి, కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి పేర్లను ప్రత్యక్షంగా ప్రస్తావిస్తూ, "వీరి కోసం భూములను చట్టబద్ధం చేసే కాగితం ఇది" అని ఆరోపించారు. హైదరాబాద్ నగరంలో ఇళ్ల నిర్మాణ పథకాల కోసం, స్మశానవాటికల కోసం కూడా స్థలం లభించని పరిస్థితుల్లో, వేల ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు అందించడం ప్రజల పట్ల అన్యాయం అని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. "ప్రజల ఆస్తిని నిష్పక్షపాతంగా ఉపయోగించాలని ప్రభుత్వం భావిస్తే, ముంబై తరహాలో బహిరంగ వేలం పాట నిర్వహించాలి. అప్పుడు నిజమైన విలువ తెలుస్తుంది" అన్నారు. అదే సమయంలో ప్రభుత్వం చేస్తున్న లావాదేవీల వల్ల కనీసం 50,000 కోట్లు నేరుగా ప్రయోజనం పొందేలా 'ప్లాన్' సిద్ధమైందని ఆయన పేర్కొన్నారు.

**ఒప్పందాలు నిలవవు**

ఈ విధానంలో భూములు పొందడానికి ముందుకు రావొద్దని కేటీఆర్ పారిశ్రామికవేత్తలకు హెచ్చరిక జారీ చేశారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తే ఒప్పందాలన్నీ రద్దు చేస్తాం." అని స్పష్టం చేశారు.

**బీజేపీ స్పందించాలంటూ సవాల్**

ఈ వివాదంపై బీజేపీ మౌనం అనుమానాస్పదమని, ఇది నిజంగా ప్రజా ఆస్తుల దోపిడీ అయితే బీజేపీ ఎందుకు స్పందించటం లేదు? కాంగ్రెస్‌తో లావాదేవీ ఉందా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. ఫార్ములా- రేసింగ్ అంశంపై తాను అరెస్టుకు భయపడనని, లై డిటెక్టర్ టెస్ట్‌కి కూడా సిద్ధం అని కేటీఆర్ స్పష్టం చేశారు. అలాగే పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని విమర్శించారు.

# యువతకు భారతీయ సంస్కృతి చేరాల్సిన అవసరం ముఖ్యం

రాజస్తాన్, గోవా, దాద్రా-నగర్ హవేలి, డామన్%-%డయ్యూలోని కళా వైశిష్ట్యాలను సందర్శకులకు పరిచయం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యం. గతేడాది ఈశాన్య రాష్ట్రాల సాంస్కృతిక వారసత్వాన్ని కూడా ఇదే వేదికలో చూపించామని ముర్ము గుర్తు చేశారు. పశ్చిమ రాష్ట్రాల హస్తకళలు, జానపద నృత్యాలు, వంటలు, సంగీతం, సాహిత్యఇవి అన్నింటినీ ఒకే ప్రదేశంలో ప్రజలు ఆస్వాదించే అవకాశం లభిస్తుందన్నారు.

**రాష్ట్రపతి భవన్‌ను ప్రజలకు చేరువ చేసే ప్రయత్నం**

దేశ సంస్కృతిని విస్తృతంగా ప్రాచుర్యంలోకి తీసుకొచ్చేందుకు రాష్ట్రపతి భవన్, దాని అనుబంధ నిలయాలను ప్రతి సంవత్సరం ప్రజలకు తెరిచి ఉంచుతున్నామని ముర్ము వివరించారు. సిమ్లా, హైదరాబాద్, డెహ్రాడూన్ నిలయాలు ప్రతి ఏడాది సందర్శకులకు అందుబాటులో ఉండటం దేశ ప్రజల్లో సంప్రదాయాలపై అవగాహన పెంచుతుందని పేర్కొన్నారు. ఇలాంటి కళా ఉత్సవాలు పరస్పర గౌరవాన్ని పెంపొందించడమే కాకుండా, భిన్న సంస్కృతులను రక్షించాలన్న బాధ్యతను కూడా గుర్తుచేస్తాయని ఆమె అన్నారు. కళామహోత్సవ్ భారతీయ కళారంగ సంపదను ప్రతిబింబించే వేదికగా నిలుస్తుందని కేంద్ర మంత్రి షెకావత్ అభిప్రాయపడ్డారు. ఏక్ భారత్-శ్రేష్ఠ్ భారత్ భావనను బలోపేతం చేసే కార్యక్రమమిదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు, రాజస్తాన్ గవర్నర్ హరిభావు బాగ్డే తదితరులు హాజరయ్యారు.

**బేగంపేటలో ఘన స్వాగతం**

ఉత్సవానికి రావడానికి ముందు రాష్ట్రపతి ముర్ము హైదరాబాద్ చేరుకోగా బేగంపేట విమానాశ్రయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, గవర్నర్ జిష్ణుదేవ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తదితరులు స్వాగతం పలికారు. రాత్రి రాజ్‌భవన్‌లో బస చేసిన ఆమె శనివారం పుట్టపర్తిని




సందర్శించనున్నారు.

**రాష్ట్రపతికి సీతక్క ప్రత్యేక ఆహ్వానం**

సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు వచ్చే ఏడాది రాష్ట్రపతి హాజరుకావాలని మంత్రి సీతక్క వేడుకున్నారు. అదేవిధంగా ములుగు జిల్లాలో టూరిజం అభివృద్ధికి 130 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి షెకావత్‌కు వినతిపత్రాలు అందజేశారు. బొగతా జలపాతం, జంపన్న వాగు అభివృద్ధికి 50 కోట్లు, మల్లూరు దేవస్థాన అభివృద్ధికి 30 కోట్లు కేటాయించాలని కోరారు.

# దుబాయ్ ఎయిర్‌షోలో కుప్పకూలిన తేజస్



అదుపులోకి తీసుకొచ్చాయి. ఈ ఘటనపై భారత వైమానిక దళం తీవ్రమైన బాధ వ్యక్తం చేసింది. ప్రమాదం జరిగిన సమయం, పరిస్థితులను వివరించింది. బాధిత కుటుంబానికి అన్ని విధాల సహాయం అందిస్తామని ప్రకటించింది. ప్రమాదంపై లిలి'కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీ'లిలిను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ సైతం సంతాపం ప్రకటించారు. తేజస్ పైలట్ మృతిపై మూడువర్గాల సైనికాధికారులు గాఢ విచారం వ్యక్తం చేశారు. దుబాయ్ ఎయిర్‌షోలో 150 దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొంటున్నారు. అనేక దేశాల యుద్ధ విమానాలు విన్యాసాలు ప్రదర్శిస్తున్నాయి. భారత వైమానిక దళం సూర్యకిరణ్ ఏరోబాటిక్ టీమ్ ఇప్పటికే తమ డిస్‌ప్లే ద్వారా ప్రశంసలు అందుకుంది. కాగా చివరి రోజు జరిగే కార్యక్రమంలో తేజస్ కూలిపోవడం ఎయిర్‌షో వాతావరణాన్ని విషాదంలో ముంచింది. తేజస్ ఎంకే-1 విమానంలో చమురు లీక్ ఉన్నట్లు వచ్చిన పూర్వపు వార్తలపై ప్రభుత్వం అప్పుడే స్పందిస్తూ వాటిని ఖండించింది. కానీ ప్రమాదం జరిగిన నేపథ్యంలో ఈ అంశం మళ్లీ చర్చనీయాంశమైంది. ఇంజిన్‌లో మంటలు చెలరేగడం వల్ల నియంత్రణ కోల్పోయి విమానం నేలమట్టమైనట్లు నిపుణులు భావిస్తున్నారు. ఖచ్చితమైన కారణం దర్యాప్తులో స్పష్టమవుతుంది. తేజస్ నిర్మాణాన్ని హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ కలిసి భారతీయ సాంకేతికతతో అభివృద్ధి చేశాయి. సింగిల్ ఇంజన్, మల్టీ రోల్ ఫైటర్ షార్ట్-ంంజ్, ఎయిర్-టు-ఎయిర్ మిసైళ్లను మోయగల సామర్థ్యం

**మధ్యాకాశంలో ఇంధన నింపే సదుపాయం**

2003లో 'తేజస్'గా అధికారిక నామకరణం జరిగిన ఈ జెట్ ప్రస్తుతం ఎంకే%-%1 వేరియంట్ రూపంలో ఐఏఎఫ్ సేవలలో ఉంది. అధిక సామర్థ్యంతో కూడిన ఎంకే%-%1ఏ కోసం దళం ఎదురు చూస్తోంది.

**గతంలోనూ ఒకసారి ప్రమాదం**

2024 మార్చిలో రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో జరిగిన విన్యాసాల అనంతరం ఒక తేజస్ జెట్ కూలిపోయింది. ఆ ఘటనలో పైలట్ సురక్షితంగా బయటపడ్డాడు. 2001లో ఈ విమానం సేవల్లో చేరిన తర్వాత చోటుచేసుకున్న మొదటి ప్రమాదం అది. ఈసారి దుబాయ్‌లో జరిగిన ఘటన రెండోది.

## హిడ్మాది బూటకపు ఎన్‌కౌంటర్



రాజే చికిత్స కోసం ఇటీవల విజయవాడకు చేరుకున్నారు. చికిత్స జరుగుతున్న సమయంలో కొందరు సమాచారదారుల ద్వారా వారి వివరాలు పోలీసులకందాయని, కేంద్ర హోమ్ శాఖ సూచనలతో ఆంధ్రప్రదేశ్ ఎస్ఐబీ బలగాలు ఈ నెల 15న వారిని రహస్యంగా అదుపులోకి తీసుకున్నాయని పేర్కొన్నారు. లొంగిపోవాలంటూ ఒత్తిడి చేయగా, హిడ్మా తిరస్కరించడంతో ఇద్దరినీ హతమార్చారని అభయ్ ఆరోపించారు. తర్వాత మారేడుమిల్లి అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌గా ప్రకటించడమంతా "పూర్తిగా కల్పితం" అని లేఖలో పేర్కొన్నారు. అలాగే ఆంధ్ర-ఒడిశా బోర్డర్ కమిటీ సభ్యుడు శంకర్‌తో పాటు మరికొంత మందిని రంపచోడవరం ప్రాంతంలో తొలుత పట్టుకొని తర్వాత కాల్చిచంపి, తరువాత దానిని కూడా ఎన్‌కౌంటర్‌గా ప్రచారం చేశారని ఆరోపించారు. హిడ్మా మావోయిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించాడని, చివరి వరకు పోరాట మార్గాన్నే అనుసరించాడని, లొంగిపోవడం అంగీకరించలేదని అభయ్ పేర్కొన్నారు. ఆయనతో పాటు ప్రాణాలు కోల్పోయిన శంకర్, రాజే, చైతు, కమ్లూ, ముల్లాల్, దేవేలకు పార్టీ తరఫున శ్రద్ధాంజలి సమర్పిస్తున్నట్లు తెలిపారు. మార్క్సిస్టు సిద్ధాంతాలను లోతుగా అధ్యయనం చేసి, కేడర్ల అభ్యాసానికి అనేక సర్క్యులర్లు, పుస్తకాలు రాసి హిడ్మా మార్గదర్శకుడిగా నిలిచాడని అభయ్ లేఖలో పేర్కొన్నారు.

సైనిక వ్యూహాల్లో ప్రత్యేక నైపుణ్యం ప్రదర్శించిన హిడ్మా వల్లనే పీఎల్‌జీఏ వందలాది ఆయుధాలను స్వాధీనం చేసుకుందని తెలిపారు. దక్షిణ సబ్‌జోన్‌లో జనతన ప్రభుత్వ నిర్మాణానికి కూడా అతని పాత్ర ప్రధానమని అన్నారు. హిడ్మాను "నిర్దాక్షిణ్యుడిగా" చిత్రీకరిస్తూ పాలకవర్గ మీడియా ఎంతోకాలంగా తప్పుదోవ పట్టించే ప్రచారం చేస్తోందని అభయ్ విమర్శించారు. ఆయన మృతి తర్వాత ఈ విషప్రచారం మరింత ఉధృతమైందని తెలిపారు. హిడ్మా ప్రజల హృదయాల్లో నిలిచిపోయే నాయకుడని, భగత్‌సింగ్, కొమురంభీం, గుండాదూర్, గేందసింగ్, అల్లూరి సీతారామరాజు లా చరిత్రలో చోటు సంపాదిస్తాడని పేర్కొన్నారు.

## అందుకే తక్కువ ధరకు భూములు ఇస్తున్నాం

### కేటీఆర్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం

మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారని, కానీ పరిశ్రమలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం భూములను తక్కువ ధరకు ఇస్తోందని తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పదేళ్ల మంత్రిగా ఉన్న కేటీఆర్ ప్రజలకు అసత్యాలు చెబుతున్నారని విమర్శించారు. తాము గత ప్రభుత్వం మాదిరి అడ్డగోలు జీవోలు, చెల్లింపులు చేయడం లేదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఏం చేసినా దానికి ఓ మతలబు ఉండేదని వ్యాఖ్యానించారు. కేటీఆర్ 9,292 ఎకరాల భూమి గురించి మాట్లాడారని, కానీ పరిశ్రమలను ప్రోత్సహించడం అవసరమని అన్నారు. అయినా 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన జీవో ప్రకారమే తాము నగరంలోని భూముల బదిలీకి అనుమతి ఇచ్చామని అన్నారు. కేటీఆర్ ఫ్రీహోల్డ్, ల్యాండ్ లీజుకు తేడా తెలియనట్లుగా మాట్లాడుతున్నారని, ప్రభుత్వ భూమిని విక్రయించినట్లు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో కూడా చాలా భూములు బదిలీ చేశారని గుర్తు చేశారు. పారిశ్రామికవేత్తలను ఇబ్బంది పెట్టకూడదని అన్నారు. కొన్ని రాష్ట్రాల్లో 99 పైసలకే భూములను ఇస్తున్నారని గుర్తు చేశారు. పెట్టుబడులు తీసుకురావడం, ఉపాధి పెంచడమే తమ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. బీఆర్ఎస్ నేతలు తమ ప్రభుత్వంపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల తర్వాత ఆ పార్టీ నేతలకు పగలు కూడా చుక్కలు కనిపిస్తున్నాయని ఎద్దేవా చేశారు. పెట్టుబడులు రాకూడదు.. తెలంగాణ అభివృద్ధి చెందకూడదని కేటీఆర్ ఆలోచనగా కనిపిస్తోందని విమర్శించారు. కేటీఆర్ చేసిన ఆరోపణలకు ఆధారాలు ఉంటే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## స్టార్టప్ రంగంలో ప్రపంచవేదికపై తెలంగాణ

స్పష్టంచేశారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పేరు కలిగిన జేఎన్‌టీయూహెచ్ దేశ అభివృద్ధికి ఇంజన్‌లా నిలవాలన్నారు. నిజాయితీతో ప్రవేశ పరీక్షలు నిర్వహించడం, అనుబంధ కళాశాలలకు మార్గనిర్దేశం చేయడం, ఇన్నోవేషన్ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే ప్రయాణంలో విశ్వవిద్యాలయం కీలక భాగమని అభినందించారు.

**వర్సిటీ సమస్యల పరిష్కారానికి భరోసా**

జేఎన్‌టీయూహెచ్ ప్రతిష్టను మరింత బలపరిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భట్టి ప్రకటించారు. వర్సిటీ భూముల లీజు వివాదం, లీజ్ అద్దె, ఆస్తి పన్ను విషయంలో ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.800 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది అని చెప్పారు.

**విద్యారంగ పునర్నిర్మాణం ప్రారంభం**

తెలంగాణ విద్యా వ్యవస్థలో సమగ్ర మార్పులు చేస్తున్నామని భట్టి వెల్లడించారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా సాంకేతిక విద్యను ఆధునీకరణ చేస్తోందని చెప్పారు. పరిశ్రమలకు ఇప్పుడు అత్యంత నైపుణ్యం కలిగిన యువశక్తి అవసరం పెరిగిందనీ, అందుకే బోధనా విధానాల్లో మల్టీ%-%డిసిప్లినరీ మోడల్‌ను బలపరుస్తున్నామని వివరించారు.

## ఐదేళ్లు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రి: డీకే శివకుమార్

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెరదించారు. ఐదేళ్ల పాటు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, ఆయనకు తాము పూర్తిగా సహకరిస్తామని స్పష్టం చేశారు. గ్రూపు రాజకీయాలు చేయడం తన రక్తంలోనే లేదని ఆయన అన్నారు. ఎవరో కొంతమంది మాత్రమే కాదని, కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు కూడా తనవారే అని ఆయన వ్యాఖ్యానించారు. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని సిద్ధరామయ్య చెప్పారని, ఈ నేపథ్యంలో పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీలో అధిష్ఠానం పెద్దలను కలిశారని ఆయన అన్నారు. వారు మంత్రి పదవుల కోసమే కలిసి ఉంటారని, అది సహజమేనని, ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. మంత్రి పదవి కోసం వారు ముఖ్యమంత్రిని కూడా కలిశారని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు తమంతట తామే వెళ్లారని స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో భారీ పౌల్ట్రీ ఎక్స్‌పో

కీలక అంశాలపై ప్రత్యేక సెషన్లు జరగనున్నాయని నిర్వాహకులు తెలిపారు.


**సీఎం రేవంత్‌ను కలిసిన పౌల్ట్రీ సంఘాలు**

ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ పౌల్ట్రీ సంఘాల ప్రతినిధులు శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్, కోశాధికారి శ్రీకాంత్, చక్రధర్‌రావు, వెంకటేశ్వరరావు, కేజీ ఆనంద్, తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు కె. మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు వి. నరసింహారెడ్డి, జీకే మురళి తదితరులు పాల్గొన్నారు.

**వన్ నేషన్-వన్ ఎక్స్‌పో: కొత్త థీమ్**

పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ మాట్లాడుతూ దేశాన్ని వికసిత్ భారత్ దిశగా తీసుకెళ్లే ప్రయాణంలో పౌల్ట్రీ రంగం కీలకభూమిక వహిస్తోందని పేర్కొన్నారు. అందుకే "వన్ నేషన్-వన్ ఎక్స్‌పో" అనే థీమ్‌తో 17వ ఎడిషన్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి ఎగ్జిబిషన్‌లో 50 దేశాల నుండి 500కి పైగా ఎగ్జిబిటర్లు, మొత్తం 40,000కి పైగా సందర్శకులు పాల్గొనే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు.

## పీజీ మెడికల్ ప్రవేశాల తర్వాత నిబంధనల మార్పు సరికాదు: హైకోర్టు



హైదరాబాద్: పీజీ మెడికల్ కోర్సుల ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో ప్రభుత్వం అకస్మాత్తుగా 'లోకల్ కోటా'పై కొత్త నిబంధనలు అమల్లోకి తేవడం సరికాదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. నవంబర్ 3న జారీ చేసిన జీఓ-200 ద్వారా స్థానికులకు 85%, అఖిల భారత కోటాకు 15% కేటాయింపు నిర్ణయాన్ని ధర్మాసనం నిలిపివేసింది. ఈ జీఓ 2025-26 విద్యా సంవత్సరానికి వర్తించదని, ప్రవేశాలు ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో నిబంధనలను మార్చే అధికారం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేసింది.

**మేనేజ్‌మెంట్ కోటాలో కొత్త కోటా అప్లికబుల్ కాదు**

ప్రైవేట్, అన్-ఎయిడెడ్, మైనారిటీ, నాన్‌మైనారిటీ మెడికల్ కళాశాలల మేనేజ్‌మెంట్ కోటా సీట్లకు ఈ జీఓను వర్తింపజేయడం చట్టరీత్యా సరైన ప్రక్రియ కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. అందువల్ల ఈ విద్యా సంవత్సరానికి పాత విధానమే కొనసాగాలి అని తేల్చిచెప్పింది.

**ప్రభుత్వం, వర్సిటీకి కౌంటర్లకు గడువు**

కేసులో ప్రతివాదులైన రాష్ట్ర ప్రభుత్వం, కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ నాలుగు వారాల్లో తమ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. ఆపై రెండు వారాల్లో పిటిషనర్ల తరఫు న్యాయవాదులు రిప్లై కౌంటర్ దాఖలు చేయాలని సూచించింది. తదుపరి విచారణ జనవరి 19కి వాయిదా పడింది.

**పిటిషనర్ల వాదనలు**

బెంగళూరుకు చెందిన స్వరూప్ హెచ్‌ఈఎస్ సహా పలువురు నాన్-లోకల్ విద్యార్థులు పిటిషన్లు దాఖలు చేశారు. వారి తరఫు సీనియర్ న్యాయవాది జి.మోహన్‌రావు వాదనలు: ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో కోటా మార్పు చేయడం చట్టవిరుద్ధం

**నాన్-లోకల్ విద్యార్థులకు గణనీయ అన్యాయం**

కాళోజీ వర్సిటీ విడుదల చేసిన అడ్మిషన్ నోటిఫికేషన్‌కు జీఓ-200 విరుద్ధం కాబట్టి జీఓను రద్దు చేయాలని కోరిక

**సర్కార్ స్పందన**

వైద్య ఆరోగ్య శాఖ జీపీ రమేశ్, కాళోజీ వర్సిటీ తరఫున స్టాండింగ్ కౌన్సిల్ టి.శరత్ మాట్లాడుతూప్రభుత్వ వివరాలు సేకరించడానికి సమయం కావాలని కోరారు.

# ఇల్లంతకుంటలో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**– మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**











మేకార్తి దినపత్రిక, నవంబర్ 22, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి పథకంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఉపాధి దొరుకుతుందని, మహిళల ఆత్మ గౌరవానికి తోడ్పడుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఇల్లంతకుంట రైతు వేదికలో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎస్ హెచ్ జీ ల నుంచి రుణాలు మంజూరు చేస్తుందని వెల్లడించారు. మహిళల ఆర్థిక ప్రగతికి కోట్లాది రూపాయల లోన్లు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. జిల్లాలోని సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు.ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం 18- 59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15-18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని, రూ. రెండు లక్షల వరకు రుణ బీమా, రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 5560 మంది ఎస్ హెచ్ జీల్లో చేరారని తెలిపారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతోపాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చైతన్య, వైస్ ఛైర్మన్ ప్రసాద్, డీఆర్డీఓ శేషాద్రి, మండల ప్రత్యేక అధికారి, డీసీఓ రామకృష్ణ, తహసీల్దార్ ఫరూక్, ఎంపీడీఓ శశికళ, ఏపీఎం, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేసిన సర్కార్!

మేకార్తి దినపత్రిక నవంబర్ 22 ప్రతినిధి



తెలంగాణలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్)లో పనిచేస్తున్న 1,258 మంది తాత్కాలిక ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించాలని యాజమాన్యం నిర్ణయించింది. సెప్టెంబర్ 24న జారీ అయిన సర్క్యులర్ ప్రకారం, ఈ ప్రక్రియకు సంబంధించిన ఉత్తర్వులు ఒకటి, రెండు రోజుల్లో ఉద్యోగులకు అందజేయబడతాయని యాజమాన్యం స్పష్టం చేసింది. కార్మిక సంఘాల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ప్రకారం, ఈ ఉత్తర్వులు శనివారంలోగా ఉద్యోగులకు అందే అవకాశం ఉంది.

# అకస్మకంగా తనిఖీ

**– చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత**



రాజన్న సిరిసిల్ల తెలంగాణ డయాగ్నెట్ స్టిక్ సెంటర్ ను, తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినారు. తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్లలో నిర్వహించే రక్త నమోనా పరీక్షలను, రిజిస్టర్ను పరిశీలించి సరియైన రిపోర్టులు అందించి ప్రజల వ్యాధులను అరికట్టులలో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలని వైద్య సిబ్బందికి సూచించారు. తంగళ్ళపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే వ్యాధి నిరోధక టీకాల రిజిస్టర్లను పరిశీలించి, చిన్నపిల్లల తల్లిదండ్రులకు వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కల్పించి పిల్లలకు సకాలంలో టీకాలు తీసుకొని వ్యాధి నిరోధక శక్తిని పెంపొందింప చేయవలసిందిగా మండల వైద్యాధికారి డాక్టర్ స్నేహ కి మరియు వైద్య సిబ్బందికి దిశ నిర్దేశించినారు.

# ప్రజలకు నిరంతరం సేవలందించే పోలీసుల ఆరోగ్యం అత్యంత ముఖ్యం:జిల్లా ఎస్పీ.

**– పోలీస్ అధికారులకు,సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి వైద్య శిబిరం**



మేకార్తి దినపత్రిక నవంబర్ 22 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

శాంతి భద్రతల పరిరక్షణకై నిరంతరం శ్రమించే పోలీసులు తమ వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.శనివారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులకు,సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు శరత్ మాక్సీ విజన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించి సిబ్బందితో పాటు వైద్య పరీక్షలు చేపించుకున్నరు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ...ప్రజలకు నిరంతరం సేవలందించే పోలీసుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని,పోలీసులు ఆరోగ్యంగా వున్నప్పుడే సమాజానికి మెరుగైన సేవలు అందించగలరని,ఆరోగ్య పరిరక్షణ కోసం పోలీసులు ఆరోగ్య పరీక్షలకై సమయాన్ని కేటాయించాలన్నారు. విధి నిర్వహణకై అంకితమైన పోలీసులతో పాటు వారి కుటుంబ సభ్యుల సంక్షేమన్ని.దృష్టిలో ఉంచుకొని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈశిబిరాలను పోలీసులు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈశిబిరంలో నేత్ర వైద్యుల బృందం పాల్గొని కంటి ఆరోగ్య పరిశీలన,దృష్టి సమస్యల నిర్ధారణ,అవసరమైన మందులు,సూచనలు అందించారు.రోజువారీ ఒత్తిడి,ఫీల్డ్ పనులు,రాత్రి పూట డ్యూటీ కారణంగా కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇలాంటి శిబిరాలు పోలీస్ సిబ్బందికి ఎంతో ఉపయుక్తమని,వైద్యులు పేర్కొన్నారు.ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన శరత్ మ్యాక్సీ విజన్ యాజమాన్యంతో పాటు ఇందులో పాల్గొన్న వైద్య నిపుణులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు మొగిలి,శ్రీనివాస్ ,రవి,నాగేశ్వరరావు, మధుకర్, ఆర్.ఐ లు మధుకర్, రమేష్,యాదగిరి, ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను పట్టించుకోకుండా ఉన్న కుమారుడికి గిఫ్ట్ డీడ్ ను రద్దు.

**– యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు.**

మేకార్తి దినపత్రిక నవంబర్22 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



యాదాద్రి భువనగిరిజిల్లా వలిగొండ మండలం అరూర్ గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్ కందాడి జనార్దన్ రెడ్డి 80 సంవత్సరాలు అనే వ్యక్తి 2024 సంవత్సరం లో తన కుమారుడుకి 18 ఎకరాల 16 గుంటల భూమిని దాన పూర్వకంగా గిఫ్ట్ డీడ్ ఇవ్వడం జరిగింది. కానీ తనని చూడట్లేదని, బాగోగులు పట్టించుకోవట్లేదు అని కందాడి జనార్దన్ రెడ్డి మెయింటెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ ద పేరెంట్స్/సీనియర్ సిటిజన్ ఆక్ట్ 2007 లోని సెక్షన్ 23 ప్రకారం అట్టి 18 ఎకరాల 16 గుంటల స్థలం గిఫ్ట్ డీడ్ ని రద్దు చేయవలసింది గా జిల్లా కలెక్టర్ కి అప్పీల్ చేసుకోగా సుదీర్ఘ వాదోప వాదనలు విన్న తర్వాత సీనియర్ సిటిజన్స్ అయిన తల్లి దండ్రులను చూసుకోవట్లేదు అని నిర్ధారణ అయినందున అట్టి 18 ఎకరాల 16 గుంటల భూమి గిఫ్ట్ సీడ్ ని రద్దు చేశారు.తల్లిదండ్రుల సంరక్షణ పిల్లల బాధ్యత అని అది విస్మరిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని తెలిపారు.

# బోయినపల్లి కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ





**– మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి**

**– విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి**

**– ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

మేకార్తి దినపత్రిక, నవంబర్ 22, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బోయినపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)ను ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు పరిశీలించారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థులు పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో 6వ, 9 వ తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులందరూ చదువుపై శ్రద్ధపెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు.విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు.పీ హెచ్ సీ తనిఖీ బోయినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని పరిశీలించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు, వసతులపై క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని, నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు. సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

# వందేమాతరం గేయం 150 సంవత్సరాల ఉత్సవాలు

మేకార్తి దినపత్రిక, నవంబర్ 22 బోథ్



బోథ్ మండలంలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బోథ్ మండలంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథి బిజెపి జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానందం మాట్లాడుతూ ప్రతి మండలాలలో గ్రామాలలో వందేమాతర గీతాన్ని ఆలపించి భారతదేశ పౌరులకు దేశభక్తి వైపు మళ్లించాలని ఈ కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది.

1887 సంవత్సరంలో బంకింగ్ చంద్ర చటర్జీ ఈ గేయాన్ని రచించడం జరిగింది. దీనిని మొట్టమొదటిసారిగా రవీంద్రనాథ్ ఠాగూర్ కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో పాడడం జరిగింది. వందేమాతర గీతం ఆనాటి స్వతంత్ర సమరయోధులకు బూస్ట్ గా పనిచేసింది .అని మరియు ఈ దేశంలోని ప్రతి ఒక్క పౌరుడు ఈ గేయాన్ని కంఠస్థం చేయాలని జిల్లా అధ్యక్షులు మాట్లాడడం జరిగింది. ముఖ్యంగా దేశంలోని ప్రతి పౌరుడు ఈ గేయాన్ని కంఠస్థం చేయాలని రాష్ట్ర పార్టీ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోథ్ మండల అధ్యక్షులు బోరే రవీందర్ మరియు మండల కార్యవర్గ సభ్యులు సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు, బి.జె. వై .యం.నాయకులు, అభిమానులు, హిందు వాహిని సభ్యులు , బజరంగ్ దళ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన నాబార్డ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు

మేకర్తి దినపత్రిక నవంబర్ 22 గంభీరావుపేట మండల రిపోర్టర్

గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామానికి చెందిన దోమకొండ దేవయ్య కుమారుడు దోమకొండ ప్రశాంత్ దుబాయిలో యాక్సిడెంట్లో చనిపోయినందున వారి కుటుంబాన్ని పరామర్శించిన రు వారితోపాటు ఆరిఫ్ ఖాన్ గత వారం రోజుల క్రితం హార్ట్ తో మరణించినందున వారి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర నాబార్డ్ చైర్మన్ కోడూరి రవీందర్ రావు వారితోపాటు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపా వెంకటస్వామి గౌడ్ ముస్తఫా నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఐలేని నర్సింగరావు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బండ రమేష్ శివరాత్రి నర్సయ్య కుడుకల తిరుపతి దోమకొండ హనుమయ్య ఐలేని రాజేశ్వరరావు సీనియర్ నాయకులు చెవుల మల్లేశం దండ బోయిన మీను పాల్గొన్నారు.



# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 24 మందికి జైలు శిక్షలు జరిమానా, 63 మందికి జరిమానాలు.

### మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త.
### వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 22 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**
వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 87 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 24 మంది మందు బాబులకు జైలు శిక్షలు, జరిమానాలు,63 మందికి జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు..
జైలు శిక్ష, జారిన పడిన వారి వివరాలు.
1.20 మందికి ఒక్కొక్కరికి మూడు రోజుల జైలు శిక్ష,5,000/- రూపాయలు జరిమానా.
2.ఒక్కరికి మూడు రోజుల జైలు శిక్ష,3000 రూపాయల జరిమాన..
3.ఒక్కరికి మూడు రోజుల జైలు శిక్ష,3500/- రూపాయల జరిమన..
4. ఇద్దరికి 05 రోజుల జైలు శిక్ష,ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా
5.61 మందికి ఒక్కొక్కరికి 2000 రూపాయల జరిమాన
6.ఇద్దరిలో ఒక్కఒక్కరికి 3500/- జరిమానా
వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ.
ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


# జిల్లా అధ్యక్షుడు రొడ్డబోయిన గోపి జన్మదిన వేడుకలు

### మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో
### రాజన్న సిరిసిల్ల జిల్లా రథసారధి రెడ్డబోయిన గోపి అన్న 50వ జన్మదిన వేడుకలను
### భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 22 గంభీరావుపేట మండల రిపోర్టర్**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ ప్రభుత్వాల వైఫల్యాల పట్ల ,, రైతుల పట్ల ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు ఉద్యమాలు చేస్తూ నిరంతరంప్రజల కొరకు పవిత్రపించే ప్రజా నాయకుడు ప్రజా సేవ చేసే నాయకుడు శ్రామి కుడు హిందూ ధర్మ రక్షకుడు గోమాత రక్షకుడు మాట ఇస్తే ప్రాణమిచ్చే వ్యక్తి బండి సంజయ్ నమ్మిన బంటు మోడీ ఆశయం కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకుడు బిజెపి కార్యకర్తలకు బలం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అన్నా అంటే నేనున్నానని భరోసానిస్తూ నవ్యక్తి గోపి అన్న వారికి ఆ శ్రీరామ చంద్రుని యొక్క కృపా కటాక్షాలు ప్రసాదించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వజిత్ హుస్సేన్ నాయకులు గంట అశోక్ పత్తి స్వామి స్వామి రాజు గౌడ్ నాగరాజు గౌడ్ సత్యనారాయణ మండల ఉపాధ్యక్షులు ఎలేందర్ డాక్టర్ సత్యనారాయణ రాజు దుర్గేష్ స్వామి చంద్రం యాదవ్ దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ ఇప్పుడు శ్రీనివాస్ చారి శ్రీనివాస్ మురళి గౌడ్ దేవరాజు సత్యం బాలయ్య రాకేష్ రమేష్ నవీన్ రాజేష్ తిరుపతి స్వామి తిరుపతి పుల్య నాయక్ నాయకులు పాల్గొన్నారు.

# పాత రిజర్వేషన్లతో,పార్టీ పర రిజర్వేషన్లతో పంచాయతీ ఎన్నికలు జరిపిస్తే,ప్రభుత్వం డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహించే ప్రజాపాలన వేడుకలను అడ్డుకుంటాం!

**మేకార్తి దినపత్రిక నవంబర్ 22 ప్రతినిధి**




పంచాయతీ ఎన్నికలు పార్టీ పర రిజర్వేషన్లతో జరపడం మోసపూరితం!బీసీలను నయవంచన చేయడమే!ఇచ్చిన హామీ తుంగలో తొక్కినట్లే!!
పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వ జీవో,ఎన్నికల షెడ్యూల్,ఎన్నికల నోటిఫికేషన్ జారీ ప్రయత్నాలను విర మించుకోవాలి!లేదా ఎన్నికల్లో బొక్కబోర్ల పడతారు!!
ఎన్నికలు జరిగితే కేంద్రం నుండి 3 వేల కోట్లు వస్తాయనుకుంటే,2 కోట్ల మందికి పైగా బీసీ సమాజం ఎదురు చూస్తున్న రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తార!
సర్పంచ్ ఎన్నికలు మార్చిలోగా జరపకుంటే 3 వేల కోట్లు రావంటే, ఇంకా 4 నెలల వ్యవధిలో, కోర్టులతో,కేంద్రంతో పోరాటం చేసి సాధించ వచ్చు కద!
పంచాయతీ ఎన్నికలను పాత రిజర్వేషన్లతో, పార్టీ పర రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపుటకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు,బీసీ జేఏసీ సంఘాలు,సామాజిక వేత్తలు,వివిధ రాజకీయ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికి,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండ యధావిధిగా ఎన్నికలకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తుండడంతో బీసీ సాధికారిత సంఘం ఉ

# ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ.

**మేకార్తి దినపత్రిక నవంబర్ 22 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**
ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మహిళా సంఘాల సభ్యులకు సూచించారు. శనివారం సిద్దిపేట కలెక్టరేట్లో సిద్దిపేట శాసనసభ నియోజకవర్గ పరిధిలోని మహిళా సంఘాల మహిళలకు 42487 ఇందిరా మహిళా శక్తి చీరలను పంపించేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ఇంటిని చక్కదిద్దడంతో పాటు సమాజంలో కూడా వివిధ పనులను ఎంత ప్రెషర్ ఉన్న సమర్థవంతంగా నిర్వహిస్తూ మహిళలు మల్టీ టాలెంటెడ్ వ్యక్తులుగా రానీస్తున్నారని అన్నారు. ఈ జిల్లాలో ఉన్న మహిళా సంఘాల సభ్యులు ప్రభుత్వం అప్పజెప్పిన ప్రతి పనిని సమర్థవంతంగా నిర్వహించి మన్ననలను పొందుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో మహిళలు మహిళా శక్తులుగా ఎదుగుతున్నారని అన్నారు. అన్ని రంగాల్లో మహిళ శక్తి పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్ష. రాజకీయాలలో మహిళల



ప్రాతినిధ్యం అంత మంత్రంగా ఉన్న సమయంలో ఇందిరా గాంధీ 11 సంవత్సరాల ప్రధానమంత్రిగా పనిచేసి ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి మంచి గుర్తింపు ను తీసుకువచ్చారని అన్నారు. జిల్లాలో వడ్డీ లేని 28 కోట్ల రూపాయల రుణాలను అందించేందుకు సిద్ధంగా ఉనాయిని మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళలందరూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని అందుకు కార్మిక శాఖ తరపున సిద్దిపేటలో మహిళా సెల్ఫ్ డెవలప్మెంట్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఎలాంటి మిస్టేక్ లేకుండా లక్ష యాభై ఐదు వేల స్కూల్ యూనిఫాములను మహిళలు కుట్టడం గొప్ప విషయమని అన్నారు. జిల్లాలో 11 వేల ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించగా ఇప్పటివరకు బేస్మెంట్ లెవెల్ నిర్మాణం పూర్తి చేసుకున్న 9,000 ఇండ్లకు లక్ష రూపాయల చొప్పున చెల్లించడం జరిగిందని అన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లను చక్కగా నిర్మించుకుంటున్నారు. త్వరగా పూర్తి అయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు. ఇప్పుడు ఇండ్లు రానివారికి వచ్చే సంవత్సరం సిద్దిపేట నియోజకవర్గంలో మరో 3500 ఇండ్లను ఇస్తామని తెలిపారు. జిల్లాలో మహిళా సంఘాల పెట్రోల్ బంకు ఏర్పాటు వేగిరం చేయాలని, ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచేలా పెట్రోల్ బంకును ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 28వేల బ్యాంకు లింకేజి రుణాలను మహిళా సంఘాలకు ఇప్పించడం జరిగిందని దాంట్లో భాగంగా జిల్లాల్లో కూడా సుమారు 866 కోట్ల రూపాయలను మహిళా సంఘాలకు అందించామని అన్నారు. వాటిని సద్వినియోగం చేసుకొని వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. ప్రభుత్వ స్ఫూర్తితో మా భార్య కూడా ఒక ప్రైవేటు సంస్థను స్థాపించేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్, తదితర అనేక పథకాలే కాకుండా దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం ఉచిత పంపిణీ, పది సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డుల పంపిణీ తదితర అనేక కార్యక్రమాలను మా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు.జిల్లా కలెక్టర్ కి హైమావతి మాట్లాడుతూ. మహిళలు శక్తి స్వరూపులని మహిళల తలుచుకుంటే ఏదైనా సాధించగలరని పథకాలను ఉపయోగించుకుని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, సిద్దిపేట ఆర్డీవో సదానందం, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల కార్మికులకు ఉపాధి.. మహిళలకు ఆత్మ గౌరవం

### - ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత
### - అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం
### - మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
### - ఇల్లంతకుంటలో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**మేకార్తి దినపత్రిక నవంబర్ 22 ఇల్లంతకుంట,**
ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి పథకంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఉపాధి దొరుకుతుందని, మహిళల ఆత్మ గౌరవానికి తోడ్పడుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఇల్లంతకుంట రైతు వేదికలో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎస్ హెచ్ జీ ల నుంచి రుణాలు మంజూరు చేస్తుందని వెల్లడించారు. మహిళల ఆర్థిక ప్రగతికి కోట్లాది రూపాయల లోన్లు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. జిల్లాలోని సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు.ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం 18- 59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15-18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని, రూ. రెండు లక్షల వరకు రుణ బీమా, రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 5560 మంది ఎస్ హెచ్ జీల్లో చేరారని తెలిపారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతోపాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చైతన్య, వైస్ ఛైర్మన్ ప్రసాద్, డీఆర్డీఓ శేషాద్రి, మండల ప్రత్యేక అధికారి, డీసీఓ రామకృష్ణ, తహసీల్దార్ ఫరూక్, ఎంపీడీఓ శశికళ, ఏపీఎం, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉట్నూర్ మండలం బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

**మేకార్తి దినపత్రిక ఉట్నూర్ .నవంబర్ .22**
బీజేపీ. కాంగ్రెస్ పార్టీ లకు చెందిన నాయకులు యువకులు మహిళలు బీఆర్ఎస్ పార్టీ లో చేరిక.ఖానాపూర్ నియోజకవర్గం ఉట్నూర్ మండలం దంతన్పల్లి, బిర్సాయిపేట్ గ్రామాలకు చెందిన దాదాపు 200మంది బీజేపీ, కాంగ్రెస్ నాయకులు , మహిళలు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ గులాబీ ఖండువ కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ "బీఆర్ఎస్ ప్రభుత్వ



హయాంలో చేసిన అనేక అభివృద్ధి%-%సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ పార్టీ సుస్థిర స్థానం సంపాదించుకుందని. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అధికారంలోకి వచ్చి రెండేళ్లయిన కేవలం బీఆర్ఎస్ పార్టీని విమర్శించడం తప్ప అభివృద్ధి చేసింది మాత్రం శూన్యమని ఇకనైన చౌకబారు రాజకీయాలు మానుకొని ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు, పార్టీలో చేరిన మహిళలకు యువకులకు.నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక స్వాగతమని భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధి కోసం కలిసి కట్టుగా పని చేద్దాం. ఈ చేరికలతో పార్టీ మరింత బలపడుతుందని ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రజా క్షేత్రంలో అహర్నిశలు కృషి చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో మంగలి చంద్రమౌళిని పరామర్శించిన ఎమ్మార్పీఎస్ జిల్లా బృందం

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 22 ముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మంగలి చంద్రమౌళి ని నిమ్స్ హాస్పిటల్లో పరామర్శించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా బృందం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్దికాలం నుండి గుండె సమస్య మరియు కిడ్నీ తో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకులు మంగలి చంద్రమౌళిని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని అధైర్య పడవద్దు అండగా మేమున్నామంటూ మనోధైర్యాన్ని కల్పించి త్వరగా కోలుకుంటావని చెప్పి మనోధైర్యం ఇచ్చిన మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని పుట్ట రవి మాదిగ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ అన్నారు హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో పరామర్శించడానికి వచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులు కానపురం లక్ష్మణ్ మాదిగ, గుండా థామస్ మాదిగ, ఇరిగి భాను,ఎలగందుల బిక్షపతి మాదిగ,చడుమల శోభారాణి,నేరెళ్ల శ్రీనివాస్ మాదిగ,ప్రహల్లాద మాదిగ,అందె సామ్యూల్ మాదిగ, గుండెల్లి దేవరాములు మాదిగ,బరుకుటం తిరుపతి మాదిగ,శనిగారపు నరేష్ వర్మమాదిగ,సందీప్ కుమార్ మాదిగ,స్వామి మాదిగ, తదితరులు పాల్గొన్నారు

# బోయినపల్లిలో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ





**– అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం**
**– మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలి**
**– చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

మేకార్తి దినపత్రిక, నవంబర్ 22, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. బోయినపల్లి రైతు వేదికలో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారి పేరిట ఇస్తున్నామని వివరించారు. జిల్లాలోని సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. స్కూల్ యూనిఫాం వారితో కుట్టించామని పేర్కొన్నారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతోపాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. 200 యూనిట్ ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, నూతన రేషన్ కార్డులు ఇస్తున్నామని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఎక్కడైతే మహిళలు సంతోషంగా ఉంటారో ... ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఆ దిశగా ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్లేష్ యాదవ్, వైస్ ఛైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు సురేందర్ రెడ్డి, దుర్గారెడ్డి, డీఆర్డీఓ శేషాద్రి, తహసీల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీఓ జయశీల, ఏపీఎం, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను అరికడదాం..

**– మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం...**

మేకార్తి దినపత్రిక, నవంబర్ 22, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి






సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వారి ఆదేశాలకు అనుగుణంగా మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు సీతక్క వయోవృద్ధులు సంక్షేమ శాఖ మాత్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచనలు సలహాలతో నవంబర్ నెలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా నశ ముక్తా భారత్ అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా కళాశాల యువత డ్రగ్స్ దారిన వెళ్లకుండా డ్రగ్ వలన కలిగే చెడు ప్రభావాల గురించి దుష్ప్రభావాల గురించి ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల సరిసిల్లలో వివరించడం జరిగింది. డ్రగ్స్ తీసుకోవడం వల్ల మెదడు మోద్దు బారడం, కండరాలు పనిచేయకుండా పోవడం, ఊపరితత్తులు పనిచేయకుండా, రక్తప్రసరణలో తేడాలు , నాడి వ్యవస్థలో తేడాలు వచ్చి శరీరం కుంగి కృషించి కుళ్లిపోతుందని తెలిపారు. అలాగే చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం వలన బాల్య వివాహాల వలన జరిగే అనర్థాల గురించి విపులంగా వివరించడం జరిగింది. అలాగే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 సీనియర్ సిటిజన్ హెల్ప్ లైన్ నంబరు వారికి అందించేటువంటి సేవలు విమెన్ హెల్ప్ లైన్ 181లో అందించేటువంటి సేవలు గురించి మహిళా శిశు సంక్షేమ శాఖ అందిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి విపులంగా వివరించడం జరిగింది. కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ రోజా , టీమ్ మెంబర్ జనార్ధన్,జెండర్ స్పెషలిస్ట్ దేవిక కళాశాల ప్రిన్సిపల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు నిరంతరం సేవలందించే పోలీసుల ఆరోగ్యం అత్యంత ముఖ్యం:జిల్లా ఎస్పీ.





**– పోలీస్ అధికారులకు,సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి వైద్య శిబిరం**

మేకార్తి దినపత్రిక నవంబర్ 22 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

శాంతి భద్రతల పరిరక్షణకై నిరంతరం శ్రమించే పోలీసులు తమ వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. శనివారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులకు,సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు శరత్ మాక్సీ విజన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించి సిబ్బందితో పాటు వైద్య పరీక్షలు చేపించుకున్నరు.

అనంతరం ఎస్పీ మాట్లాడుతూ...

ప్రజలకు నిరంతరం సేవలందించే పోలీసుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని,పోలీసులు ఆరోగ్యంగా వున్నప్పుడే సమాజానికి మెరుగైన సేవలు అందించగలరని,ఆరోగ్య పరిరక్షణ కోసం పోలీసులు ఆరోగ్య పరీక్షలకై సమయాన్ని కేటాయించాలన్నారు. విధి నిర్వహణకై అంకితమైన పోలీసులతో పాటు వారి కుటుంబ సభ్యుల సంక్షేమన్ని. దృష్టిలో ఉంచుకొని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈశిబిరాలను పోలీసులు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈశిబిరంలో నేత్ర వైద్యుల బృందం పాల్గొని కంటి ఆరోగ్య పరిశీలన,దృష్టి సమస్యల నిర్ధారణ,అవసరమైన మందులు,సూచనలు అందించారు. రోజువారీ ఒత్తిడి,ఫీల్డ్ పనులు,రాత్రి పూట డ్యూటీ కారణంగా కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇలాంటి శిబిరాలు పోలీస్ సిబ్బందికి ఎంతో ఉపయుక్తమని,వైద్యులు పేర్కొన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన శరత్ మ్యాక్సీ విజన్ యాజమాన్యంతో పాటు ఇందులో పాల్గొన్న వైద్య నిపుణులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు మొగిలి,శ్రీనివాస్ ,రవి,నాగేశ్వరరావు, మధుకర్, ఆర్.ఐ లు మధుకర్, రమేష్,యాదగిరి, ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నా భోజన కార్మికులకు జీతాలు చెల్లించాలి

**– కార్మికుల ఆవేదన.గత తొమ్మిది నెలలగా జీతాలు ఏవి.?**
**– నెలంతా పని చేస్తే ఇచ్చేది వెయ్యి రూపాయలే**
**– ధరలకు అనుగుణంగా పెరగని బడ్జెట్**
**– అధికారులకు చెప్పిన ఏం మాత్రం పట్టించుకోవడం లేదు..?**



మేకార్తిదినపత్రిక నవంబర్ 22 గంభీరావుపేట మండల రిపోర్టర్

మధ్యాహ్నా భోజన పథకం కార్మికులు పలు సమస్యలతో సతమతమవుతున్నారు. అరకొర వసతులతో అష్టకష్టాలు పడుతూ విద్యార్థులకు వండి పెడుతున్నా తమకు కనీస వేతనం చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని గతంలో రోజుల పాటు ధర్నాలు,కొన్ని రోజు లు ఆందోళనలు కూడా నిర్వహించారు.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గత ప్రభుత్వంలో కేసీఆర్ స్పందించి మధ్యాహ్నా భోజన పథకం కార్మికుల గౌరవ వేతనాన్ని నెలకు మూడు వేలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. 2022 ఫిబ్రవరిలో వేతనం పెంపు జీవోను ప్రభుత్వం జారీ చేసింది. కానీ వేతనాలు మాత్రం పెరగలేదు. అధికారులను అడిగితే బడ్జెట్ కేటాయించ లేదని చెబుతున్నారు.

## రోజు రోజుకు పెరుగుతున్న పని భారం.

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కేంద్రంలోని కేటు పిజి క్యాంపస్లో ఒకటి నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి 5.45 పైసలు, 9,10 తరగతుల విద్యార్థులకు ఒక్కొక్కరికి 8.17 పైసలు, ఒక్కో కోడిగుడ్డుకు 7 రూపాయల చొప్పున కార్మికులకు ప్రభుత్వం చెల్లిస్తోంది. ఓవైపు మార్కెట్లో ?ధరలు భగ్గుమంటుంటే ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాల్సి ఉండగా ఆ ధరలను మాత్రం సవరించడం లేదు. సరికదా మధ్యాహ్నా భోజనం మెనూలో మార్పులు చేస్తూ వంటకార్మికులకు ఆర్థిక భారంతోపాటు పనిభారం పెంచుతోందనే విమర్శలున్నాయి. ఈ విద్యాసంవత్సరం నుంచి రాగి జావా కూడా విద్యార్థులకు ఇవ్వాలని నిర్ణయించిన ప్రభుత్వం మధ్యాహ్నా భోజన కార్మికులకు ఎలాంటి హెల్పర్లను ఇవ్వకుండానే ఆ పని కూడా మీరే చేయాలంటూ ఆదేశించింది. మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రస్తుత బడ్జెట్ను సవరించాలని, 1 నుంచి 8వ తరగతి విద్యార్థి ఒక్కొక్కరికి 15, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు 20 రూపాయలు ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

## నెలల తరబడి బిల్లుల పెండింగ్

ప్రభుత్వమే విద్యార్థులకు అవసరమైన బియ్యం సరఫరా చేస్తున్నా హమాలీ చార్జీలు మధ్యాహ్నా భోజన కార్మికులే భరిస్తున్నారు. ఇన్ని చేసినా నెలవారిగా మెస్ బిల్లులు చెల్లిస్తారా అంటే అదీ లేదు. ఐదు,ఏడు, నెలలకు ఒకసారి కాని బిల్లులు రాని పరిస్థితుల్లో మధ్యాహ్నా భోజన కార్మికులు ఇంటి నుంచి పెట్టుబడి పెట్టాల్సి వస్తున్నది. గత జనవరి నుంచి కార్మికులకు బిల్లులు చెల్లించలేదు. 9 నెలలుగా కోడిగుడ్ల బిల్లులను ఇవ్వలేదు. ఇచ్చే వెయ్యి రూపాయల గౌరవ వేతనం కూడా 7 నుండి, 9 నెలల కోసారి ఇస్తున్నారు. మధ్యాహ్నా భోజనం వండేందుకు ప్రభుత్వం గ్యాస్ సరఫరా చేయాలని, మెస్ చార్జీలు కాకుండా వంట సరుకులు సరఫరా చేయాలని కొన్నేళ్లుగా కోరుతున్నా ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం లేదు. కొన్ని జాగాలు అయితే కట్టెల పొయ్యిపైనే వంట చేయడం వల్ల మధ్యాహ్నా భోజన కార్మికులు ఊపిరితిత్తులకు సంబంధించిన జబ్బుల బారిన పడాల్సి వస్తున్నదని వాపోతున్నారు.

# అధికారుల నిర్లక్ష్యం నిండు ప్రాణం బలి

**– జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతారు.**

రాజంపేట మండలంలో గురువారం రాత్రి అధికారుల నిర్లక్ష్యం వల్ల ఓ నిండు ప్రాణాలు బలైపోయింది. ఇటీవల కురిసిన భారీ నుంచి అతి భారీ వర్షాల వల్ల తెగిపోయిన రోడ్డు పక్కన గుంతలను తాత్కలికంగా మరమ్మత్తులు చేపట్టకపోవడంతోనే ఈ ప్రమాదం చోటుచేసుకుని మృతి చెందాలని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ తాత్కారికా మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఆదేశాలను మండల స్థాయి అధికారులు నిర్లక్ష్యం చేయడంతో రోడ్డు పక్కన గుంతలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే రాజంపేట మండల కేంద్రానికి చెందిన పిట్ల పెంటయ్య (62) అనే వ్యక్తి బోరుగడ్డ ప్రాంతంలో తన వ్యవసాయ పనులు ముగించుకొని తిరిగి గ్రామానికి వస్తున్న క్రమంలో ప్రాథమిక ఆరోగ్య సమీపంలో రోడ్డు పక్కన గుంతలో సైకిల్ పై నుండి పడి తీవ్ర గాయాలు కావడంతో గమనించిన స్థానికులు కుటుంభ సభ్యుల సమాచారం ఇవ్వడంతో వెంటనే కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు తరలించే క్రమంలోనే మృతి చెందినట్లు కుటుంబీకులు బంధువులు తెలిపారు. పిట్ల పెంటయ్య అంటే పేరు తెలియని వారు ఎవరూ ఉండరు చుట్టుపక్కల గ్రామాలకు సుపరిచితమైన సీనియర్ డ్రైవర్ ఆయన మృతి చెందాడన్న విషయం తెలుసుకున్న గ్రామస్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఏది ఏమైనా అధికారుల నిర్లక్ష్యం వల్లనే మృతి చెందాడని బంధువులు కుటుంబ సభ్యులు ఆరోపించారు. రోడ్డు మరమ్మతులు చేసి ఉంటే తన భర్త బ్రతికేవాడని అధికారుల నిర్లక్ష్యం కారణంగానే తన భర్త మృతి చెందాడని కుటుంబానికి ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు



# తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక సంయుక్త ఆర్గనైజింగ్ సెక్రటరీగా బట్టురాజు కే. బి. రాజు నియమాక పత్రం అందజేసిన బేరి రామచంద్ర యాదవ్.

**మేకార్తి దినపత్రిక ,**
తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక నూతన కమిటీ నిర్మాణంలో భాగంగా శుక్రవారం భట్టు రాజు కే.బి. శుక్రవారం రాజుని ఆర్గనైజింగ్ సెక్రటరీగా అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ నియమించి నియమాక పత్రాన్ని అందజేయడం జరిగింది. బీసీ సంఘాలకు బీసీ మహిళ యూత్ ప్రజలందరికీ సేవ చేసే భాగ్యం కలిగినందుకు రాజు కార్యవర్గానికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది .ముఖ్యంగా రాజ్యాధికార దిశగా పయనిస్తున్న బీసీ ఐక్యవేదిక ప్రతి అంశంలోనూ ముందుండి పని చేస్తానని కార్యవర్గానికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తన సందేశంలో కే. బి. రాజుని శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యవర్గంలో అందరితో పాటు మీరు కూడా బాధ్యతగా పనిచేయాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మీడియాను దృష్టిలో పెట్టుకొని అక్రిడేషన్ సౌకర్యం



కల్పించాలని. అర్హులైన బీసీ మహిళలకు జిల్లా పరిశ్రమల కేంద్రంలో నుండి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. నిరుద్యోగులైన బీసీలకు ఆటో రిక్షాలు మంజూరు చేసి ప్రభుత్వం మాదుకోవాలన్నారు. స్థానిక ఎన్నికల్లో 42% కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడం పార్టీ పరంగా ఇస్తే ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని చెప్పడం జరిగింది. ఈనెల 24వ తారీఖున గాంధీ భవన్ ముందు బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయం ముందు శాంతియుతంగా గాంధీగిరి గాంధీ అహింసాయితంగా చేసిన నిరసన ధర్నా కార్యక్రమం రాజారామ్ యాదవ్

ఆధ్వర్యంలో జరుగుచున్న ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి 33 జిల్లాల్లో బీసీలు ఎస్సీ ఎస్టీ మహిళలు యువత ప్రతి ఒక్కరు పాల్గొని ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. వార్డ్ మెంబర్ నుండి పార్లమెంటు మెంబర్ వరకు మన ఓట్లు మన చేసుకుంటే రాజ్యాధికారం వస్తుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను కలుపుకొని 85 శాతం ఉన్న మనం అగ్రవర్ణాల మోచేతి నీళ్లు తాగటానికి ఆశించడం తగదు అడుక్కుంటే అధికారం రాదు. గెలుద్దాం నిలుద్దాం మన ఓట్లు మనం వేసుకుందాం మనదే రాజ్యాధికారం రాజ్యాధికారం వచ్చేవరకు పోరాటమే ఏకైక లక్ష్యంగా ఉద్యమమే ఊపిరిగా ముందుకు వెళ్దామని గంటాపతంగా తెలియజేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా భారతీయ జనతా పార్టీకి సవాల్ విసురుతూ మేమెంతో మాకు అంత దమ్ముంటే 50% రిజర్వేషన్లు అమలు చేయాలని పార్లమెంట్ చట్టం ద్వారా 9 షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్ ఖాయం చేయాలని కోరడం జరిగింది. నూతన కమిటీ నిర్మాణంలో భాగంగా బట్టు రాజుకు ఆర్గనైజ్ సెక్రెటరీగా నియమిస్తూ పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని పేర్కొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు కేంద్రీయ విశ్వవిద్యాలయం సీనియర్ బీసీ నాయకులు జి రామచంద్రయ్య కే. బి. రాజు సంయుక్తంగా పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- సిద్దిపేట పట్టణ కేంద్రంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా గర్ల్ఫ్ కన్వెన్షన్ నిర్వహించడం జరిగింది
- ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యురాలు దాసగాని సుమ
- మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని
- ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యురాలు దాసగానీ సుమ

**మేకార్తి దినపత్రిక ,**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ సిద్దిపేట జిల్లా గర్ల్స్ కన్వెన్షన్ జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా %ంటఱ% రాష్ట్ర కమిటీ సభ్యురాలు సుమ హాజరై మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైందని అగ్రహం వ్యక్తం చేసారు షి టీమ్స్ ఎక్కడ కూడా సరిగ్గా పని చేయడం లేదని మహిళల పై హత్యచారాలు రోజు రోజు కి పెరిగి పోతున్నాయి అని వాటిని అరికట్టడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని అన్నారు దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అధికంగా హత్యాచార ఘటనలు పెరిగిపోతున్నాయి భేటీ బచావో బేటి పడావో అని నినాదాలు ఇవ్వడానికి ప్రభుత్వాలు పనికి వస్తున్నాయి కానీ నిజంగా జరిగే దుర్మార్గాలను అరికట్టడంలో ఏమాత్రం కూడా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు లేకుండా వ్యవహరిస్తున్నాయా అన్నారు కళాశాలలో మహిళలపై ర్యాగింగ్ ఘటనలు ప్రతిరోజు చూస్తున్నాము ఇంజనీరింగ్ మెడికల్ కళాశాలలో హత్యాచారం జరుగుతున్న కానీ వాటిని అరికట్టడానికి పెట్టడంలో ఎందుకు నిర్లక్ష్యంగా ప్రభుత్వాలు ఉండటం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు సంక్షేమ హాస్టల్ వసతి గృహాలు లో ఉన్న




విద్యార్థినిలకు ధైర్యాన్ని ఈయలేని ప్రభుత్వాన్ని ఇయ్యాలని వారికి వారు కోరారు అండగా ఉంటూనే ఆడపిల్లను పుట్టనిద్దాం చదవనిద్ధం కాపాడుకుందాం స్కూటీల హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు సంక్షేమ హాస్టల్ వసతి గృహా లో విద్యార్థులకు ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు విధులను కేటాయించడంలో పూర్తిగా విఫలమైంది కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి కాశయ్య కరుణ చేయడం సరికాదన్నారు అనంతరం జిల్లా గర్ల్ఫ్ కన్వెన్షన్ కమిటీ 9 మందితో ఏర్పాటు జరిగిందని వారి తెలిపారు ఈ కన్వెన్షన్ లో జిల్లా కన్వీనర్ గా నందిని కో- కన్వీనర్ గా మధుప్రియ ఎన్నికయ్యారు వారు తెలిపారు.

# మండల స్థాయి చెకుముకి సంబరాల్లో తిమ్మాపూర్ విద్యార్థుల ప్రతిభ....

**మేకార్తి దినపత్రిక ,**
జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే చెకుముకి సైన్ సంబరాలు మండల స్థాయి పరీక్షలు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి మండల విద్యాధికారి సైదులు గారు మరియు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కనకయ్య గార్లు సభను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులందరూ, ప్రజలందరూ కూడా శాస్త్రీయ వైఖరిని అలవర్చుకోవాలని,మూఢ తొలగించుకోవాలని సూచించారు. మండల వ్యాప్తంగా ఉన్నటువంటి



ప్రభుత్వ ప్రైవేటు మరియు రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులు ఇందులో భాగస్వాములు అయ్యారు. చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మాపూర్ విద్యార్థులు ప్రథమ స్థానంలో తీగుల్ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలవగా, రెసిడెన్షియల్ విభాగంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ద్వితీయ స్థానంలో తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు నిలవగా , ప్రైవేట్ స్కూల్ కేటగిరీలో సెయింట్ విన్సెంట్ పాఠశాల ప్రథమ స్థానంలో నిలవగా అతిథులు వారికి బహుమతి ప్రధానం చేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయిలో వారి ప్రతిభను కనపరచవలసి ఉంది. జిల్లాస్థాయిలో కూడా మంచి ప్రతిభను కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు చేర్యాల రామచంద్రం గారు వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మాపూర్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు.

# కురుమ సంఘం మెదక్ జిల్లా యూత్ అధ్యక్షుడిగా మధునూరి శ్రీశైలం కురుమ

**మేకార్తి దినపత్రిక ,**
మెదక్ జిల్లా కురుమ సంఘం యూత్ అధ్యక్షుడిగా మధునూరి శ్రీశైలం కురుమను ఎకగ్రీవంగా ఎన్నుకోగా, జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడిగా బీస గోపాల్ కురుమ, అలాగే జిల్లా కురుమ ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా పాల్వంచ శేఖర్ కురుమ ఎన్నికయ్యారు.గురువారం మెదక్‌లోని మాయ గార్డెన్లో రాష్ట్ర కురుమ సంఘం ఎన్నికల కమిటీ ఇంచార్జ్ ధనసిరి ప్రకాష్ కురుమ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ జరిగింది. అనంతరం కొత్తగా ఎన్నుకున్న జిల్లా బాడీని ప్రకటించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాంచంద్రపురం కార్పొరేటర్ బూర్గడ్డ పుష్ప నగేష్ పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా ఎన్నికైన నాయకులు కురుమ సమాజ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు.



# కంటైనర్ లారీని ఢీకొని డ్రైవర్ కు తీవ్ర గాయాలు

**సిద్దిపేట మిర్రర్ న్యూస్**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణ కేంద్రంలో గురువారం రాత్రి **AP16TW 7058** నంబర్ గల లారీ అదుపుతప్పి కంటైనర్ లారీని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్ కు తీవ్రగాయాలైనాయి. అతన్ని వెంటనే అంబులెన్స్ సహాయంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో ప్రాణ నష్టం ఏమీ లేకపోవడం వలన పట్టణ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# భద్రాచలం రోడ్డు బురదమయం షాపుల యజమానులు, పాదచారుల ఇబ్బందులు పట్టించుకునేవారు లేరు



**సిద్దిపేట మిర్రర్ న్యూస్**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణ కేంద్రంలో డ్రైనేజీలు నిర్మించిన నీళ్ల డ్రైనేజీలోకి వెళ్లే మార్గం సరిగా లేకపోవడం వలన రోడ్లమీద షాపుల ముందు నీళ్లు నీలవడంతో షాపుల యజమానులు, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రోడ్లపై పాదచారులు నడవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.షాపుల్లోనికి ఎవరైనా రావాలంటే ఈ బురదను చూసి వారు షాపులోకి రాకుండా వెళ్ళిపోతున్నారు. ఇన్ని రోజులు దుమ్ము, ధూళితో బాధపడుతుంటే మరలా కొత్తగా ఈ బురద ఏమి చేయాలో అర్థం కాని స్థితిలో ఉన్నామని దీనిపై మున్సిపాలిటీ వారు స్పందించి డ్రైనేజీ నీళ్లు రోడ్డుపైకి రాకుండా మరియు పగిలిన పైపుకు మరమ్మత్తులు చేసి నీళ్లు వృధాగా పోకుండా చూడగలరని షాపుల యజమానులు కోరుచున్నారు.

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**సిద్దిపేట మిర్రర్ న్యూస్**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలోని ముష్టిబండ గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై ఈరోజు ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంచు కారణంగా దృశ్యమానత తగ్గటంతో బస్సు, లారీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మూడు విద్యుత్ స్తంభాలు కూడా ధ్వంసం అయ్యాయి. ఆ సమయానికి వేరే వాహనాలు రానందున పెద్ద ప్రమాదమే తప్పిందని తెలిపారు. బస్సులో, లారీలో పలువురికి గాయాలు కాగా వారిని అంబులెన్స్ సహాయంతో ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన స్థలం పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకు బీసీ సామాజిక వర్గాలు ఒకటి కావాలి

**మేకార్తి దినపత్రిక నవంబర్ 22 ముస్తాబాద్**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బీసీ జేఏసీ ముస్తాబాద్ మండల కన్వీనర్ తోట ధర్మేందర్ మాట్లాడుతూ 42% బిసి రిజర్వేషన్ల సాధనకు బీసీ సామాజిక వర్గాలు ఒక్కటి కావాల్సిన తరుణం ఆసన్నమైందని అన్నారు.జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు తిరిగి 23 శాతమే రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పిస్తూ జీవో విడుదల అయిందని.ఈ తరుణంలో బీసీ లందరూ ఒక్కటై ప్రభుత్వం ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ల సాధనకు మరోసారి ఉద్యమించాలన్నారు . 2011 జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు పేర్కొంటుండగా ఆ సంవత్సరం వరకు ఉన్న బీసీ జనాభాను దృష్టిలో పెట్టుకొని అయినా 42% రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు.ఇప్పటికే బీసీ ఉద్యమం తెలంగాణ అంతట లేకపోవడంతో ప్రభుత్వం కూడా బీసీల రిజర్వేషన్లకు అంతగా స్పందించినట్లు తెలుస్తోందని, రిజర్వేషన్ల సాధనకు బీసీ కులాలు బిసి జేఏసీ ఆధ్వర్యంలో కార్యాచరణను రూపొందించాల్సి ఉందన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే అంటే నోటిఫికేషన్ కు ముందే వారు హామీ ఇచ్చిన 42 శాతాన్ని అమలు చేయాలని బీసీ జేఏసీ పక్షాన కోరుతున్నామన్నారు. సంస్థల ఎన్నికల్లోనే బీసీలకు ఇలాంటి పరిస్థితి క్షేత్రస్థాయిలో గ్రామ గ్రామాన బీసీ విద్యార్థులు ,యువకులు, నిరుద్యోగులు, మహిళలను ఐక్యం చేసి రిజర్వేషన్ల సాధనకు ఉద్యమించాలని,ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చినప్పుడు బీసీ సంఘాలు అనుకున్న స్థాయిలో రిజర్వేషన్లుసాధించుకుంటారని,బేషాజాలకు పోకుండా బీసీ నాయకులందరూ ఒక్కటై ఐక్యంగా బీసీ రిజర్వేషన్ల సాధనకు నడవాలి పేర్కొన్నారు.



# జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీగా శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ బాధ్యతలు స్వీకరణ

**మేకార్తి దినపత్రిక , నవంబర్ 22 జగిత్యాల ప్రతినిధి**
జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ గా శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో బాధ్యతలు స్వీకరించారు.అనంతరం జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను ను అందజేశారు.



